# మనం

## గోదావరి జిల్లాలు

మంగళవారం | 10 | ఏప్రిల్ | 2018 | పేజీలు : 8


# జెఎన్‌టియుకె అభివృద్ధిలో ఆయన పాత్ర ఎనలేనిది

కాకినాడ (మనంన్యూస్ ప్రతినిధి): జె.ఎన్.టి.యు.కె మూడవ ఉపకులపతిగా ప్రొ.విఎస్ఎస్ కుమార్ జె.ఎన్.టి.యు అభివృద్ధికి చేసిన కృషి వల్ల జె.ఎన్.టి.యు.కె కీర్తి ఉన్నత శిఖరాలకు చేరిందని వ్యక్తలు అన్నారు. మూడవ కులపతిగా పదివీకాలం ముగిసిన సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో వి.ఎస్.ఎస్.కుమార్ దంపతులను యూనివర్శిటి ప్రొపెసర్లు,అద్యాపక సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొ.వివి సుబ్బారావు మాట్లాడుతూ వీసీ కుమార్ కృషి వల్ల నరసారావుపేటలోని యూనివర్శటి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌ను 80 ఎకరాలలో భవన నిర్మాణాలు చేపట్టారని అన్నారు. ఒక మార్కులో ఫెయిల్ అయిన



విద్యార్థులకు లబ్ది చేకూరేలా 0.15 శాతం గ్రేస్ మార్కులను ఇచ్చి పాస్ పర్శంటేజ్ పెరిగేలా చర్యలు తీకున్నారని కొనియాడారు. రెక్టార్ ప్రొ.కె. పూర్ణానందం మాట్లాడుతూ ఉపకులపతిగా ప్రొ.విఎస్ఎస్ కుమార్ పరిపాలన పారదర్శకంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడేదిగా వుండేదని అన్నారు. ఆర్.అండ్ డి డైరక్టర్ ప్రొ. సి.హెచ్ సాయిబాబా మాట్లాడుతూ ఎపి ఎంసెట్ ఛైర్మన్‌గా నాలుగుసార్లు సారధ్యం వహించి ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా పరిక్షను నిర్వహించ డంలో సరైన చర్యలు తీసుకుని జె.ఎన్.టి.యు.కె ప్రతిష్టను



కీర్తి శిఖరాలకు చేర్చారన్నారు. సన్మాన గ్రహీత ఉపకులపతి ప్రొ.విఎస్ఎస్ కుమార్ మాట్లాడుతూ జె.ఎన్.టి.యు.కెను అభివృద్ధి పథంలో నడిపించేందుకు శాయుశక్తులా కృషి చేసానని చెప్పారు. అధికారులు సిబ్బంది అందించిన సహకారం మరవలేనని అన్నారు. ముఖ్యంగా పరిశోధాన భివృద్ధికై పలు ప్రాజెక్టులను చేపట్టామని తెలిపారు. అలాగే యూనివర్శిటీలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. జన్మ నిచ్చిన తల్లిని, చదువు నేర్పిన విద్యాలయాన్ని ఎప్పటికి మరవకూడదని తాను జె.ఎన్.టి.యు.కె ఉపకులపతిగా విశ్వవిద్యాలయ అభివృద్ధికి పనిచేసే అవకాశం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జె.ఎన్.టి.యు.కె ఇన్‌ఛార్జి ఉపకులపతిగా ప్రొ.రామకృష్ణారావు



కాకినాడ, మనంన్యూస్ ప్రతినిధి:

జె.ఎన్.టి.యు.కె ఇన్‌ఛార్జి ఉపకులపతిగా మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్శటీ ఉపకులపతి ప్రొ.ఎస్.రామకృష్ణారావు నియమతులయ్యారు. ప్రస్తుత ఉపకులపతి ప్రొ. వి.ఎస్.ఎస్.కుమార్ పదివీ కాలం ముగియండంతో ఇన్‌ఛార్జి ఉపకులపతిగా ప్రొ.ఎస్ రామకృష్ణారావును నియిమిస్తూ సోమవారం రాత్రి రాష్ట ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇన్‌చార్జీ కులపతిగా బాధ్యతలు స్వీకరించిన ఇన్‌ఛార్జి విసిని యూనివర్శిటీ అధికారులు టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కలిసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి విసి మాట్లాడుతూ యూనివర్శిటీ అధికారులు సిబ్బంది, సహాయ సహకారాలతో జె.ఎన్.టి.యు.కె అభివృద్దికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.